



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 26-06-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 245 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### జాతీయ సగటు కంటే
## అధికంగా రికవరీ రేటు

**థర్డ్ వేవ్‌ను సమర్థంగా ఎదుర్కోవాలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ థర్డ్ వేవ్ వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశం ారు. చిత్తూరు జిల్లాలో తొలి డెల్టాప్లస్ కేసు నమోదైన దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో కరోనా నియంత్రణ చర్యలు, వాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులను అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో యాక్టివ్ కేసులు 50వేల దిగువకు చేరాయని తెలిపారు. పాజిటివిటీ రేటు 5.23 శాతం ఉందన్నారు. రాష్ట్రంలో 3,148 బ్లాక్ ఫంగస్ కేసులు నమోదయ్యాయన్నారు. వీరిలో 1,095 మందికి శస్త్ర చికిత్సలు చేయగా.. 237 మంది చనిపోయినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 అంతకంటే ఎక్కువ పడకలున్న ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సెప్టెంబరు నాటికి 97 ప్లాంట్లు సిద్ధమవు తాయని.. మిగిలినవి వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని అధికారులు వివరించారు.

**21 రోజుల్లో ఆరోగ్యశ్రీ చెల్లింపులు**

ప్రభుత్వ, ఈఎస్ఐ ఆస్పత్రుల్లో వినియోగించే మందులన్నీ జీఎంపీ, డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలతో ఉండాలన్నారు. ఆస్పత్రుల్లో పరిశుభ్రత, రోగులకు అందించే ఆహారం, వారికి అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఆస్పత్రి భవనాలు, వైద్య పరికరాల నిర్వహణపైనా దృష్టి పెట్టాలన్నారు. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది హాజరుపై పర్యవేక్షణ ఉండాలని.. ఇందుకోసం ప్రత్యేక అధికారిని నియమించాలని వెల్లడించారు. 21 రోజుల్లో కచ్చితంగా ఆరోగ్యశ్రీ, 104, 108 బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

**హెల్త్‌హబ్స్‌తో వైద్య రంగం బలోపేతం..**

రాష్ట్రంలోని జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న హెల్త్ హబ్స్‌పై సీఎం సమీక్షించారు. క్యాన్సర్, గుండె జబ్బులు, చిన్నపిల్లల సర్జరీల కోసం అధికంగా ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. ఈ వ్యాధులకు వైద్యసేవలు ఇక్కడి హెల్త్ హబ్స్‌లో అందించాలని.. అందుకు

తరువాయి 2లో..

## రైలులో ప్రయాణించిన రాష్ట్రపతి




ఢీల్లీ: దేశ ప్రథమపౌరుడు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రైలు ప్రయాణం చేశారు. దిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ఆయన స్వస్థలం కాన్పూర్‌కు శుక్రవారం ఆయన రైలులో బయల్దేరారు. దిల్లీలోని సఫ్దార్‌జంగ్ రైల్వేస్టేషన్‌లో రాష్ట్రపతి దంపతులు ప్రత్యేక రైలు ఎక్కారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి పీయూష్ గోయల్, రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈవో సునీత్ శర్మ స్వయంగా వచ్చి వారికి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోవింద్ తన స్వస్థలానికి వెళ్లడం ఇదే తొలిసారిని రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. రాష్ట్రపతి ప్రయాణిస్తున్న రైలు.. కాన్పూర్ సమీపంలోని జింఝాక్, రూరా ప్రాంతాల్లో

తరువాయి 2లో..



### ఆ చీకటి రోజులను
## ఎన్నటికీ మరచిపోలేం!

**ప్రధాని నరేంద్రమోదీ**



దిల్లీ: ప్రజాస్వామ్యంపై ఉక్కుపాదం మోపిన ఆత్యయిక పరిస్థితి(ఎమర్జెన్సీ) రోజులను ఎప్పటికీ మరచిపోలేమంటూ శక్రవారం ప్రధాని నరేంద్రమోదీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలను అణచి వేసిందని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ ఆత్యయిక స్థితినాటి చీకటి రోజులను ఎప్పటికీ మరచిపోలేం. 1975 నుంచి 1977 మధ్య రాజ్యాంగ సంస్థలు క్రమంగా విచ్ఛిన్నం కావడం మనకు కనిపిస్తుంది. భారతదేశ ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా జీవిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం. మన ప్రజాస్వామ్య నీతిని కాంగ్రెస్ అణచివేసింది. ఆ చీకటి రోజులకు వ్యతిరేకంగా ప్రతిఘటించి, భారత ప్రజాస్వామ్య రక్షణకు పాటుపడిన వారంతా చిరస్మరణీయులు' అంటూ మోదీ వరుస ట్వీట్లు చేశారు. అలాగే 'డార్క్‌డేస్ ఆఫ్ ఎమర్జెన్సీ' అనే హ్యాష్‌ట్యాగ్‌ను షేర్ చేశారు. అంతేకాకుండా బీజేపీ ఫర్ ఇండియా ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేసిన పోస్టును జోడించారు. ఎమర్జెన్సీ కాలంలో ఏమేమి నిషేధానికి గురయ్యాయో చిత్రరూపంలో వివరిస్తూ.. భాజపా ఆ పరిస్థితులను నిరసించింది. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఆత్యయిక పరిస్థితిని విధించారు. అది సుమారు 21 నెలలపాటు కొనసాగింది.

### భావోద్వేగాలు రెచ్చగొట్టే
## ఉద్దేశం మాకు లేదు


**మంత్రి పేర్ని నాని**



విజయవాడ: రాజకీయ అవసరాల కోసమే తెలంగాణ నేతల విమర్శలు చేస్తూ భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని మంత్రి పేర్ని నాని విమర్శించారు. తెలంగాణ కోసం వైఎస్ఆర్ ఏం చేశారో అందరికీ తెలుసు అన్నారు. కృష్ణా నది నుంచి గ్లాసు నీరు కూడా మేం అదనంగా తీసుకోవడం లేదు. శ్రీశైలం, సాగర్‌లో కేటాయించిన నీటినే వాడుకుంటున్నాం అని స్పష్టం చేశారు. కృష్ణా జలాల వినియోగంపై సందేహాలుంటే చర్చించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారని.. నీటి వివాదంపై తెలంగాణ నేతలు రెచ్చగొట్టేలా వ్యవహరించొద్దని సూచించారు పేర్ని నాని. భావోద్వేగాలు రెచ్చగొట్టే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 4,458 కరోనా కేసులు



అమరావతి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 91,849 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 4,458 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 38 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12,528 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 6,313 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 18 లక్షల 08 వేల 262 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 47,790 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,15,41,485 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## ఏపీలో తొలి కేసు నమోదు



తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో తొలి డెల్టా ప్లస్ కేసు నమోదైనట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని వెల్లడించారు. కొన్ని రోజుల ముందు తిరుపతిలో డెల్టా ప్లస్ కేసు నమోదైందని తెలిపారు. అయితే డెల్టా ప్లస్ సోకిన వ్యక్తికి చికిత్స కూడా పూర్తి అయిందని.. బాధితుడి నుంచి ఇతరులెవరికీ వ్యాపించలేదని ఆళ్ల నాని స్పష్టం చేశారు. బ్లాక్ ఫంగస్, డెల్టా ప్లస్ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. అందుకు కావాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో కొవిడ్ పరిస్థితులపై సీఎం జగన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి ఆళ్ల నాని ఈ విషయాన్ని వెల్లడించారు. కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మూడో వేవ్ వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

### గోవర్ధనగిరిధారి అలంకారంలో
## శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి..



తిరుపతి : అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు గోవర్ధనగిరిధారి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఆలయంలో ఏకాంతంగా వాహన సేవలు నిర్వహించారు. సూర్యుడు తేజోనిధి, సకలరోగ నివారకుడు, ప్రకృతికి చైతన్యప్రధాత. వర్షాల వల్ల పెరిగే చెట్లు,చంద్రుడు,అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభను అధిష్టించిన స్వామిని దర్శించడం వలన ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

### మామిడి రైతులు ప్రతి రాష్ట్రంలో
## ఇబ్బంది పడుతున్నారు

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



అమరావతి: సీఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. '' రైతుల గురించి చంద్రబాబు ఎప్పుడూ ఆలోచించలేదు. వ్యవసాయం దండగన్న వ్యక్తి చంద్రబాబు. చిత్తూరు జిల్లాలో 90శాతం పల్ప్ ఫ్యాక్టరీలన్నీ చంద్రబాబు బంధువులవే. పల్ప్ కంపెనీలన్నీ సిండికేట్ అయి ధరలను ధరలను తగ్గించాయి. ప్రభుత్వంపై బురద జల్లేందుకే చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని'' ఆగ్రహం వ్యక్తం చేశారు.

''మామిడి రైతులు ప్రతి రాష్ట్రంలో ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు పడటంతో మామిడి ధరలు తగ్గిపోయాయి. అవసరానికి మించి దిగుబడి ఉంటే ధర తగ్గడం కామన్. 9 రూపాయలకు కిలో చొప్పున ఉన్న ధరలు.. 4 రూపాయలకు పడిపోయింది. మ్యాంగో బోర్డ్ ఏర్పాటు ప్రతిపాదనలు సీఎం జగన్ కేంద్రానికి పంపడం జరిగింది.నేను వ్యాపారం చేయడానికి ఫ్యాక్టరీ పెట్టలేదు.. నాకు సంబంధించిన తోటల కోసమే సింగిల్ లైన్ ఫ్యాక్టరీ పెట్టాను.మా వాటా నీళ్లు మేం తీసుకుంటాం..

తరువాయి 2లో..




# ఫిజియో థెరపీ కోర్సుతో విస్తృత ఉపాధి

సాగర్‌నగర్ : వైద్య, క్రీడా రంగాలలో ఫిజియో థెరపీ నిపుణలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని, తక్షణ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫిజియో థెరపీ ఆధ్వర్యంలో శుక్రవారం తేది :25-06-2021న నిర్వహించిన వెబ్‌నార్‌లో అంతర్జాతీయ నిపుణులు పేర్కొన్నారు. ఇండియన్ అసోయేషన్ ఆఫ్ ఫిజియో థెరఫిస్ట్స్ జాతీయ మహిళా విభాగం అధిపతి డాక్టర్ రుచి వర్షిణి మాట్లాడుతూ ఫిజియో థెరపీ విద్యాను అభ్యసించిన వారికి అవకాశాలు అపరిమితంగా ఉన్నాయన్నారు. ఫిజియో థెరపీని ఇతర వైద్యుల మాదిరి క్లీనిక్‌ల ద్వారా ప్రాక్టీస్ చేసుకునే వీలు కల్పిస్తూ భారత పార్లమెంట్‌లో ఇటీవల బిల్లు తేవడం అవకాశాలను మరింతగా పెంచుతోందన్నారు. ఐర్‌లాండ్ రగ్బీ ఫుట్ బాల్ యూనియన్‌కు సీనియర్ ఫిజియో థెరిపిస్ట్‌గా సేవలందిస్తూ మూడు సార్లు ప్రపంచ కప్ అంధించిన స్టీఫెన్ మచ్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి గల ఫిజయో థెరపిస్టులకు అత్యధిక వేతనంతో గౌరవ ప్రధమైన ఉద్యోగ అవకాశాలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఖత్తార్ రీహ్యాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ ఫిజియోథెరిపీ నిపుణురాలు ఆశాసుశాన్ థామస్ మాట్లాడుతూ క్లీనికల్ రంగంలో సహితం ఫిజియో థెరపీకి ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య సంబంధమైనది కాకపోవడంతో పనివేళలు సానుకూలంగా ఉంటాయన్నారు. పరఫెక్ట్ బౌన్స్ సంస్థ (బెంగళూర్) వ్యవస్థాపకురాలు డాక్టర్ రిచాసింగ్ మాట్లాడుతూ ఫిజియో థెరపీని ముందస్తు నివారణగా, వివిధ కీళ్ళ శస్త్రచికిత్సల అనంతరం తిరిగి స్వాధీనంలోకి తేవడానికి ఉపయోగిస్తారని వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫిజియో థెరపీ డైరక్టర్ డాక్టర్ మాధురి మాట్లాడుతూ గత ఏడాది నుంచి నాలుగేళ్ళ కాలవ్యవధి గల ఫిజియో థెరపీ కోర్సును ప్రారంభించామని తెలిపారు. జాతీయ స్థాయి గీతం ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నామన్నారు.

# నిరుద్యోగులకు లక్షా 25 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత వైసీపీ దే



విశాఖపట్నం : నిరుద్యోగులకు లక్షా 25 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత వైసీపీ దేనని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పెర్కొన్నారు. ఈమేరకు మాధవ స్వామి కళ్యాణ మండపం దగ్గర జగన్మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు తొ పాలాభిషేకం చేయించిన 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ గారిలి ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సహకారం చేస్తూతూ బలమైన వాలంటీర్ వ్యవస్థను నిర్మించి ప్రజలకు 545 సేవలందించిన సచివాలయం వ్యవస్థ భారతదేశానికి తలమానికం ఈ వ్యవస్థతో వృద్ధుల పెన్షన్, వికలాంగుల పెన్షన్, ఇల్లు లేని నిరుపేదలకు, అనారోగ్యాలకు ఆరోగ్యశ్రీని, చదువుకున్న వారికి అమ్మ ఒడిని మరియు విద్యా దీవెన, వసతి దీవెన, ఆటో సోదరులకు వాహనమిత్ర ను అలాగే కరోనా కష్టకాలంలో ధైర్యం అందించిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వాలంటీర్లు, అలాగే లంచగొండితనం అవినీతి లేకుండా సచివాలయం ఉద్యోగం కల్పించిన జగన్ అన్నకు కుటుంబాలు ఎల్లవేళలా రుణపడి ఉంటాం.

ఉద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ ద్వారా లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడానికి సిద్ధపడిన జగనన్నకు జగనన్నకు వందనం వందనం. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడ్ శ్రీను, పేడాడ రమణకుమారి, మెట్ట దమయంతి, వై వరలక్ష్మి, కరిమిరెడ్డి శ్యామ్, వినోద్, అప్పలనాయుడు మరియు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేస్తే నిందలా



విశాఖపట్నం : బాబు వస్తే జాబులని అధికారం చేపట్టిన నాటి ముక్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత నిరుద్యోగ యువతి యువకులకు మొండి చెయ్యి చూపించారని సచివాలయ సిబ్బంది ఆరోపించారు. ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు పరిధి వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ సమక్షంలో గురువారం టీడీపి నాయకుల ఆరోపణలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ మాట్లడుతూ 2019 అధికారం చెప్పట్టే నాటికి రాష్ట్ర ఖజానా అప్పుల ఊభిలో ఉన్నప్పటికి ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు గ్రామ స్వరాజ్యం కొరకు సుమారు లక్షా ఇరువై ఐదు వేల పైచులుకు ఉద్యోగాలను సచివాలయ వ్యవస్థ ద్వారా కల్పించడం జరిగిందన్నారు. . సంక్షేమ పధకాల పారదర్శకత కోసం సుమారు రెండు లక్షల యాబై వేల మంది వాలంటీర్ లనులబ్ధిదారులకు పంపిణీలో భాగస్వామ్యులను చేయటం జరిగిందని నిరుద్యోగ యువతకోసం మొదటి విడతగా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయటం తమ హయాంలో నోటిఫికేషన్లకే పరిమితమైన ప్రతిపక్షం, కుటిల, స్వార్ధ ప్రయోజనాలకోసం ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమాలు చేపట్టడం ఆశ్య స్పదంగా వుందన్నారు . గతంలో సచివాలయ వ్యవస్థను రద్దు చేయాలని, సిబ్బందిని పర్మనెంట్ చేయకూడదని ఇదే ప్రతిపక్షం కోర్టులకు వెళ్ళిన విషయాన్ని గుర్తు చేసారు . కార్యక్రమంలో వార్డు నాయకులు , సచివాలయ సిబ్బంది పాల్గున్నారు .

## సత్యదేవుని నిత్యాన్నదాన పధకానికి ఆన్లైన్ ద్వారా రూ.10,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి చెన్నై కు చెందిన యస్.రాజగోపాల్ దంపతులు ఆన్లైన్ ద్వారా రూ.10,00,000/- విరాళమును ఇచ్చినట్లు అన్నదానం విభాగం సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ తెలిపారు.

# వివేకా కేసులో కొనసాగుతున్న సీబీఐ విచారణ

కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో 19వ రోజు సీబీఐ విచారణ కొనసాగుతోంది. కడప కేంద్ర కారాగారం అతిథి గృహంలో అనుమానితులను సీబీఐ అధికారులు విచారిస్తున్నారు.

ఇవాళ పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు చెందిన ఇద్దరు అనుమానితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. సింహాద్రిపురం మండలానికి చెందిన వైకాపా నేత సుధాకర్‌రెడ్డిని సీబీఐ అధికారులు విచారణకు పిలిచారు. అతడిని సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. పులివెందులకు చెందిన మరో అనుమానితుడ్ని కూడా విచారిస్తున్నారు. వీరిని సాయంత్రం వరకు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# రైలులో ప్రయాణించిన రాష్ట్రపతి



రెండు సార్లు ఆగనుంది. అక్కడ కోవింద్ తన పాఠశాల రోజుల్లో పరిచయమున్న వ్యక్తులతో కాసేపు ముచ్చటిస్తారు. ఆ తర్వాత ఆయన తన సొంతూరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు అక్కడ పర్యటించి.. తిరిగి జూన్ 28న కాన్పూర్ సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో రైలెక్కి లఖ్‌నవూ వెళ్తారని రాష్ట్రపతి భవన్ తెలిపింది. లఖ్‌నవూలో రెండు రోజుల పర్యటన అనంతరం జూన్ 29 సాయంత్రం ప్రత్యేక విమానంలో దిల్లీ చేరుకుంటారని పేర్కొంది. రాష్ట్రపతి ఇలా రైలులో ప్రయాణించడం 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం విశేషం. అంతకుముందు 2006లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం మిలిటరీ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరయ్యేందుకు దిల్లీ నుంచి డెహ్రాడూన్‌కు ప్రత్యేక రైలులో ప్రయాణించారు. ఇక భారత తొలి ప్రథమ పౌరుడు రాజేంద్ర ప్రసాద్ కూడా రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఎక్కువ సార్లు రైలు ప్రయాణాలు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

## మామిడి రైతులు ప్రతి రాష్ట్రంలో ఇబ్బంది పడుతున్నారు

అక్రమంగా నీళ్లు తీసుకోము.అక్రమ ప్రాజెక్టు మేము కట్టడం లేదు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని కేసీఆర్ స్వయంగా జగన్‌కు చెప్పారు. ఆ సమావేశంలో నాతో పాటు కామెంట్ చేసిన తెలంగాణ మంత్రి కూడా ఉన్నారు. రాయలసీమలో ప్రతి ఊరుకు నీళ్లివ్వాలని స్వయంగా కేసీఆర్ చెప్పారు'' అని తెలిపారు.

## భావోద్వేగాలు రెచ్చగొట్టే ఉద్దేశం మాకు లేదు

పేర్ని నాని తెలిపారు. కేంద్రం, పొరుగు రాష్ట్రాలతో సఖ్యతగా ఉండాలనేదే సీఎం విధానం అన్నారు. సుప్రీం ఆదేశాలతోనే పరీక్షలు రద్దు చేశామని తెలిపారు. పరీక్షలు రద్దయితే చంద్రబాబు పైశాచిక ఆనందం పొందుతున్నారు.. పిల్లల భవిష్యత్‌ను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారు అంటూ పేర్ని విమర్శించారు.

## జాతీయ సగటు కంటే అధికంగా రికవరీ రేటు

అనుగుణంగా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఏర్పాటుకు హబ్స్‌లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా 16 మెడికల్ కళాశాలల ఏర్పాటు సహా, 11 పాత వైద్య కళాశాలలను ఆధునికీకరిస్తున్నట్లు సీఎం తెలిపారు. హెల్త్‌హబ్స్‌తో వైద్య రంగం బలోపేతం అవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ హెల్త్‌హబ్స్ ఆవాసాలకు దగ్గరగానే ఉండేలా చూడాలని.. అప్పుడే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తారని అధికారులకు సీఎం సూచించారు.

# కొవిడ్ పాజిటివ్ వచ్చిన మావోయిస్టులకు మెరుగైన చికిత్స

విశాఖపట్నం : విశాఖ జిల్లా పోలీసు వారికి వున్న సమాచారం మేరకు AOB పరిధిలో తిరుగుతున్న సి.పి.ఐ మావోయిస్టు పార్టీకి చెందిన గాలికొండ, కోరుకొండ, పెదబయలు మరియు కటాఫ్ ఏరియా దళాలకు చెందిన దళ సభ్యులుకు, మిలీషియా సభ్యులకు కరోనా COVID -19 సోకి, కరోనా లక్షణాలు అయిన జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు, ఆయాసం, జలుబు, కీళ్లు నొప్పులు వంటి వాటితో బాధపడుతున్నారని మాకు సమాచారం వుంది. COVID -19 వ్యాధికి సరైన సమయంలో సరైన చికిత్స అందకపోవడం వలన ఈ మధ్యకాలంలో చాలా మంది మావోయిస్టులు కరోనా తో చనిపోయారు. ఈ విషయం మావోయిస్టు పార్టీ కూడా ధృవీకరించింది. ఇదే పరిస్థితి AOB లో కూడా కనిపిస్తుంది.

AOB లో గల మావోయిస్టులైన ఉదయ్, ఆర్.కె, అరుణ, అరుణ్, జగన్, సుధీర్, రామే, సేతో, రాజు, చిన్నారావు మరికొంతమంది దళసభ్యులకు కరోనా లక్షణాలున్నట్లు తెలుస్తుంది. ఇది మీరు గ్రహించండి. LAOB లో గల గిరిజన గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి, ఎందుకంటే మావోయిస్టులు చత్తీస్ ఘడ్, ఒరిస్సా, ఆంధ్ర ప్రాంతాలలో తిరుగుతూ ఉండటం వలన వీరికి కరోనా వచ్చే అవకాశాలు ఎక్కువ, దీనిని గిరిజన గ్రామాల ఆదివాసీలు గ్రహించి జాగ్రూకతతో అప్రమత్తతతో మెలగాలని మా మనవి. కావున విశాఖ జిల్లా పోలీసు తరుపున మావోయిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి ఏమనగా, మీకు, మీ కుటుంబ సభ్యులకు, ఈ వ్యాధి సోకిన లక్షణాలు ఉన్నట్లు కనపడి సరైన చికిత్స లేక బాధపడుతుంటే, వెంటనే మాకు (మీకు దగ్గరలో గల ఏ పోలీసు స్టేషన్ కైనా) తెలిపి, మీ పెద్దలు ద్వారా గాని, లేదా కుటుంబ సభ్యులు ద్వారా గాని, ఏటువంటి భయాలకు తావు లేకుండా మీరు సరైన నిర్ణయం తీసుకుని బయటకు వచ్చినట్లయితే కరోనా కి సరైన, మంచి చికిత్స సకాలంలో ఉచితంగా పొందవచ్చు, తద్వారా వ్యాధి నుండి, వ్యాధి లక్షణాలు నుంచి త్వరగా కోలుకుని మీరు, మీ కుటుంబ సభ్యులు హాయిగా ఇంటికి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాము, మీకు, మీ కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ అండగా నిలబడతుంది. ఈ విపత్తు సమయంలో ప్రాణం కన్నా ఏది మిన్న కాదు, మావోయిస్టు అగ్ర నాయకులారా! మీ మూంత్వంతో దళం నుంచి ఎవరు పోకూడదని నిర్భంధం పెట్టి ఇప్పటికే అనేకమంది మీ సహచరులను కోల్పోయారు. ఇప్పటికైనా పిడివాదం మాని కొంచం ఆలోచించండి. దళంలో గల అమాయక గిరిజనులను చంపవద్దు. మావోయిస్టు దళ సభ్యులారా/మిలీషియా సభ్యులారా మీరు సరైన నిర్ణయం తీసుకుని మమ్మల్ని ఆశ్రయిస్తే మీ చికిత్స భాద్యత మాది, మీ ప్రాణాలకు భరోసా మాది.

# సమాజంలో మీడియా పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ -**




శ్రీకాకుళం : ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా సమాజంలో కీలక పాత్రను పోషిస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో సామాజిక కార్యకర్త సూర శ్రీనివాసరావు నిర్వహించిన జర్నలిస్టు యోధులకు చేయూత కార్యక్రమం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగిన మంచిని అభినందిస్తూ, చెడును విమర్శించేది మీడియా మాత్రమేనని అన్నారు. సమాజంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, అటువంటి మీడియాకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం శుభదాయకమని అన్నారు. గతంలో పత్రికా రంగంలో పనిచేసిన దాత సూర శ్రీనివాసరావు జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు.

జిల్లాలో కోవిడ్ ఫస్ట్ వేవ్ మరియు సెకెండ్ వేవ్ పట్ల ప్రతీ పల్లె, వీధి, పట్టణ ప్రజల్లో చైతన్యం వచ్చేందుకు ముఖ్యకారణం మీడియానే అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మీడియా ద్వారా ప్రజలకు ఎప్పటికపుడు సమాచారాన్ని చేరవేస్తూ, వారిని అప్రమత్తం చేసేంది కూడా మీడియానే అని స్పష్టం చేసారు.

సూర శ్రీనివాసరావు పత్రికా రంగంతో ప్రారంభించి , నేడు పారిశ్రామిక వేత్తగా ఎదిగారన్నారు. సూర శ్రీను గతంలో చేసిన రంగంలో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని మీడియాకు సేవలు అందించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలు చిరస్థాయిగా ఉంటాయని, ఇటువంటి కార్యక్రమాల వలన పుణ్యం, సంతృప్తి లభిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఇస్తున్నవాళ్లు ఇస్తుండాలి.. తీసుకుంటున్న వాళ్లు తీసుకుంటుండాలి... తీసుకుంటున్న వాళ్లు ఇచ్చే స్థాయికి ఎదగాలనే మరాఠీ సామెతను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేసారు. సూర శ్రీనివాసరావు సేవలను అభినందించిన ఆయన జిల్లా యంత్రాంగం తరపున సహాయసహకారాలు అందించేందుకు సిద్ధమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అకాంక్షించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి యల్.రమేష్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది పాత్రికేయులు జీతం కోసం కాకుండా, ఆ వృత్తిపై ఉండే మక్కువతో పనిచేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. కోవిడ్ సమయంలో జీతభత్యాలకు ఆశించకుండా సామాజిక సేవాధృక్పధంతో మీడియా ప్రతినిధులు పనిచేసారని, కోవిడ్ ఫస్ట్ వేవ్ మరియు సెకెండ్ వేవ్ సమయంలో తమ ప్రాణాలకు లెక్కచేయకుండా ఫ్రంట్ లైన్ వారియర్లుగా మీడియా విధులు నిర్వహించిందని కితాబు ఇచ్చారు. తుఫాను, వడదెబ్బల సమయంలో మీడియా ముందుండి ప్రజలను చైత్యన్యపరిచిన సంగతిని ఆయన గుర్తుచేసారు. సుమారు లక్ష మంది వరకు వలస కార్మికులు జిల్లాకు చేరుకున్నారని, వారందరికి అవసరమైన భోజనం, ఇతరత్రా ఏర్పాటు విషయంలో మీడియా గణనీయమైన పాత్రను పోషించిందని అన్నారు. సూర శ్రీనివాసరావు ఒక మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి పారిశ్రామిక వేత్తగా ఎదిగినప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశ్యంతో గత 45 రోజులుగా ఆసుపత్రులలోని కోవిడ్ రోగులకు, రిక్షా, ఆటో కార్మికులకు, వలస కార్మికులకు, బిచ్చగాళ్లకు భోజన వసతితో పాటు ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. సూర శ్రీను భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు దంపతులకు కలెక్టర్ దుశ్శాలువ, జ్ఞాపిక, పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ మోహనరావు, జర్నలిస్టుల ఐక్యవేదిక నిర్వాహకులు కొంక్యాణ వేణుగోపాలరావు, శాసపు జోగినాయుడు, ప్రతినిధులు సూర చంద్రశేఖరరావు, డోల అప్పన్న, యం.ఎ.వి.సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు సిహెచ్.లక్ష్మణరావు, స్టార్ వాకర్స్ మహిళా క్లబ్ అధ్యక్షురాలు అంధవరపు జ్యోతిర్మయి, రోటరీ కైలాసభూమి నిర్వాహకులు బి.శ్రీనివాసరావు, స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.సూర్యారావు, ఎ.వి.రమణ, మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, కె.వి.ఆర్.మూర్తి, డాడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డోలమడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నీలం సత్యం నాయుడు మృతి



పాలకొండ : నియోజకవర్గం లోని డోలమడ గ్రామం మాజీ సర్పంచి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, ప్రజా సేవకులు నీలం సత్యం నాయుడు స్వల్ప అస్వస్థతతో శ్రీకాకుళం ఆస్పత్రిలో గురువారం మృతి చెందారు. సర్పంచ్ గా ఉండే కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనది సీసీ రోడ్లు డ్రెయిన్లు మౌలిక సదుపాయాలన్నీ కల్పించటంతో పాటు గ్రామంలో ఉండే పాఠశాలుకు శాశ్వత భవన నిర్మించడంతో పాటు, దానికి కావాల్సిన స్థలం దానం చేశారు . తదనంతర కాలంలో కూడా రాజకీయాలలో చురుగ్గా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారు గ్రామంలో రాజకీయాలకతీతంగా వ్యవహరించేవారు. గ్రామం ఓ మంచి నాయకుడ్ని కోల్పోయిందని గ్రామస్తులంతా ఆవేదనతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సత్యం నాయుడుకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు వ్యవసాయం చేసుకుంటూ ఊర్లోనే ఉండగా , చిన్న కుమారుడు (బార్క్) బాబా అటానమిక్ రీసెర్చ్ సెంటర్ లో సైంటిస్ట్ గా సేవలందిస్తున్నారు. అంత్యక్రియలకు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు విచ్చేశారు. సత్యం నాయుడు మృతిపట్ల శాసనసభ్యులు సభ్యురాలు కళావతి, నియోజకవర్గం ఇన్చార్జి విక్రాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



సబ్బవరం : ఇమ్మనుయెల్ మినిస్ట్రీస్ అసోసియేషన్ బిషప్. రెవరెండ్ జీవన్ రాయ్ ఆర్థిక సహాయంతో సబ్బవరం మండలంలో గల కరోనా వలన ఆర్థికంగా ఇబ్బందిపడినా 52 మంది సహోదరులకు, సేవకులకు రైస్, ఆయిల్, కందిపప్పు, గోధుమపిండి, పంచదార తదితర సరుకులను సబ్బవరం మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ పి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో సబ్బవరం సేవకుల సహవస సంఘం సభ్యులు రెవ.బి.జాషువా, రెవ.బి..వరప్రసాద్ రెవ. డేవిడ్ లివింగ్ స్టోన్, పాస్టర్.ఎం. ధానియల్ పాల్గొన్నారు.

# వైయస్సార్ చేయూత తో మొదలైన ఇక్కట్లు

- ఆధార్ లింకు కై ఆదివాసుల అవస్థలు
- పసిపిల్లలతో నలిగిపోతున్న తల్లులు
- మండలంలో ఒకే చోట ఆధార్ లింక్ జరగడం వల్ల బారులు తీరుతున్న జనం
- పట్టించుకోని అధికారులు

**సచివాలయ కేంద్రాలలో ఆధార్ లింక్ తో పాటు ఆధార్ అప్డేషన్ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్**



పాడేరు : విశాఖ జిల్లా ఏజెన్సీ పెదబయలు మండలం లో ప్రభుత్వ పథకాలకు బ్యాంకులకు ఆధార్ లింక్ చేసుకోవడానికి ఆదివాసులు పడుతున్న ఇక్కట్లు ఇంతా అంతా కాదు కరోణ తగ్గుముఖం పడుతున్న సమయంలో అధికారులు తీసుకొనే పొరపాటు నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గతనెల రోజుల నుండి ఇదే పరిస్థితి ఉన్న సంబంధిత అధికారులు సమస్య పరిష్కారం చేయకపోవడం సరైంది కాదని సచివాలయ కేంద్రాలలో ఆధార్ అప్డేట్ తోపాటు ఆధార్ లింక్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటే ఈ రకమైన పరిస్థితి వచ్చేది కాదని గిరిజన సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వి రాజువిమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో

## గొలగని హరి వెంకట కుమారి దంపతుల చేతుల మీదుగా

## వైస్సార్ చేయూత మరియు జగన్ అన్న తోడు నగదు అందజేత



విశాఖపట్నం : 29వ వార్డు దండుబజార్ సచివాలయంలో వైసీపీ విశాఖ 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు ఆధ్వర్యంలో గౌరవ ముఖ్య అతిధి గా గ్రేటర్ విశాఖ నగర మేయర్ గౌబీ గొలగని హరి వెంకట కుమారి దంపతుల చేతుల మీదుగా వైస్సార్ చేయూత మరియు జగన్ అన్న తోడు పథకం లో బాగంగా 13,10000 అక్షరాల పదమూడు లక్షల పది వేల రూపాయలు అందజేశారు. మహిళల స్వయంశక్తి అభివృద్ధి కొరకు మరియుచిన్న వ్యాపారులకు పురోభివృద్ధి చేకూరాలని, ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై సీఎం గారు తన సుదీర్ఘ పాదయాత్ర లో ప్రత్యక్షంగా తెలుసుకున్న సమస్యలను, సవాళ్ళను ఎదుర్కొంటూ ప్రజలు ఉన్నత స్థాయికి చేరుటకు పలు పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జోన్ 4 జోనల్ కమిషనర్ వెంకట రమణ, సీఓ రత్నం, అడ్మిన్ నాగమణి, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వాలేంటర్లు, వైసీపీ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్,బుల్లెట్ రవి, సారిపల్లి వెంకట రమణ, కట్టా శ్రీను, కిలాని వెంకటేష్, నడిపురి రాజు, మరియ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్ మెడిసిన్ పంపిణీ



అనకాపల్లి : మండలం లో రామభద్రపురం కాలనీ లో గల రామాలయంలో లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ ఆయుర్వేదిక్ మందులు పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కో కన్వీనర్ గంగు పాము నాగేశ్వర మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో గ్రామీణ ప్రజలకు సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా వ్యాధినిరోధక శక్తిని పెంచే శ్రీశ్రీ ఆయుర్వేద మందులు పలు గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగు తుందని

ఇదేకాకుండా ప్రతి గ్రామం లోనూ రామాల కేంద్రంగా గత సంవత్సర కాలం నుండి కరోనా పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాస్కులు, శాని టైజర్ లు, కషాయాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏసీఎస్ పూర్వ మేనేజింగ్ డైరెక్టర్ ఎం ఎన్ అప్పారావు, డివిజన్ కో కన్వీనర్ కొర్ని అర్జున్, మండల కన్వీనర్ దొడ్డి వెంకట్రావు ఉత్తర కోస్తా జిల్లాల ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్, అర్చకులు వెంకట రమణ, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల కుటుంబాలకు అండగా హెరిటేజ్ డెయిరి ఉంటుందని డెయిరి మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. శుక్రవారం మునగపాక మండలం చెర్లో పాలెం గ్రామానికి చెందిన పాడి రైతు యు.చిలుకునాయుడు కు 25 వేలు రూపా యల చెక్‌ను, అదే గ్రామంలో పాడి రైతు కుటుంబానికి చెందిన జి.రవణమ్మకు 50 వేలు రూపాయల చెక్ ను మేనేజర్ కూండ్రపు శేషు అందజేశారు . డెయిరికి పాలు సరఫరా చేసే పాడిరైతు యు చిలుకునాయుడు ఆవు మృతి చెందడంతో ఆయనకు 25 వేలు, పాడిరైతు జి చిలుకునాయుడు సహజంగా మృతి చెందడంతో జి రవణమ్మకు 50 వేలు రూపాయల చెక్ లను అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలుకు అధిక ధర చెల్లిస్తూ, పాడిరైతుల సంక్షేమం కోసం డెయిరి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు యు కళ్యాణ్, కార్యదర్శి నూకారాజు, రామ అప్పారావు తదితర రైతులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# ఎమర్జెన్సీ వ్యతిరేక దిన సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సమావేశం నిర్వహించారు. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశానికి ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ అడాల్ఫ్ హిట్లర్ 1935లో జర్మనీ లో ఎమర్జెన్సీ ప్రకటించినట్లే ఇందిరా గాంధీ భారత దేశం లో ఎమర్జెన్సీ ప్రకటించారని, కానీ భారతదేశం లో జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమం వల్ల దేశం నిరంకుశత్వ పాలనలోకి వెళ్లకుండా అప్పటి ఉద్యమకారులు, ప్రజలు నిరోదించారని తెలిపారు. 1971 బాంగ్లాదేశ్ విమోచనతో శక్తి మంతమైన నాయకురాలుగా ఎదిగిన ఇందిరా గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విదించటానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ్ చేపట్టిన సంపూర్ణ క్రాంతి ఉద్యమం, ఇందిరా గాంధీ ఎన్నిక రద్దు, విద్యార్థుల ఉద్యమం, జయప్రకాశ్ నారాయణ విజయవాడ పర్యటన, అత్యవసర పరిస్థితి విధింపు తదితర విషయాలు వివరించారు. అలాగే ఎమర్జెన్సీ కాలం లో కొన్ని వ్యవస్థలు సక్రమంగా నడిచినట్లు జరిగిన ప్రచారాన్ని, అరెస్ట్ అయి జైలు లో ఉన్నపుడు కల్పించిన వసతులు, ఎమర్జెన్సీ ఎత్తివేయటానికి కారణమైన ఇంటలిజెన్స్ రిపోర్ట్ గూర్చి, జనతా పార్టీ ఆవిర్భావం, ఎన్నికలలో గెలుపు తదితర విషయాలను రవీంద్ర వివరించారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపిన టి.సుబ్బరామి రెడ్డిని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, సాగి కాశీవిశ్వనాథ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, ప్రకాష్ రెడ్డి, పరశురామ రాజు, జిల్లా ఇంచార్జి కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రసాద్ కొప్పిశెట్టి, జగపతి రాజా బహదూర్, దామోదర్ యాదవ్, పొలిమేర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్యా కేంద్రం బిఏ, బీకాం ప్రవేశ పరీక్ష వాయిదా

ఏయూ : ఈనెల 27న జరగాల్సిన ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం బీఏ, బి.కాం ప్రవేశ పరీక్ష కోవిడ్ కారణంగా వాయిదా వేసినట్లు సంచాలకులు ఆచార్య కె.విశ్వేశ్వరరావు తెలిపారు.

ఈ పరీక్షను తిరిగి జూలై 25న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా ఈ పరీక్షకు దరఖాస్తు చేయదలచుకుంటే రూ.100లు అపరాధ రుసుం చెల్లించి పరీక్ష రాయవచ్చునన్నారు.

ఇతర వివరాలకు 77022 57891/0891 2844162 నంబర్లకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

# వూడేరులో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఉప కలెక్టర్

**అధికారుల నివేదికలు, క్షేత్రస్థాయి పనులకు పొంతన లేదంటూ అధికార్లపై మండిపాటు**

**సమగ్ర నివేదికలు అందించి పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశం**



అనకాపల్లి : మండలంలోని వూడేరు గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఉప కలెక్టర్ కల్పనా కుమారి అధికార్లతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే అధికార్లు అందించిన నివేదికలకు క్షేత్రస్థాయి పనులకు పొంతన లేదంటూ ఒక దశలో అధికార్లపై మండిపడ్డారు. వూడేరు పంచాయితీ పరిధిలో మొదటి దశలో 90 మందికి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు నివేదికలు అందించి 65 నిర్మాణాలనే చూపిస్తుండడంతో మిగిలిని వాటి సంగతి ఏమిటని ప్రశ్నించారు. మిగిలిన 25 ఇళ్లను దిబ్బపాలెం గ్రామానికి తరలించామని రెవెన్యూ అధికార్లు చెప్పారు. దీనికి తోడు వూడేరు పంచాయితీ పరిధి అల్లిఖానుడు పాలెం వాసులు 25 మందికి ఇళ్లు మంజూరు కాగా గ్రామంలో గతంలో ప్రభుత్వ లేఅవుట్: వేసి పట్టాలు కూడా ఇచ్చి ప్రతికూల పరిస్థితుల్లో ఆగిపోయినప్పటికీ ప్రస్తుత అధికార్లు ఆ లేవుట్ సంగతి పట్టించుకోకుండా ఇతర గ్రామానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికార్లపై ఉప కలెక్టర్ మరింత మండిపడ్డారు. అనకాపల్లి మండలంలో హౌసింగ్ కాలనీలకు సంబంధించి అధికార్లు అందించిన నివేదికలు జరుగుతున్న పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. తక్షణమే సమగ్ర నివేదికలు అందించి పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇళ్ల నిర్మాణాలు మంద కొడిగా సాగుతుండడంతో హౌసింగ్ అధికార్లను నిల దీసారు. నిర్లక్ష్యం తగదని తక్షణమే ఇళ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలని అవసరమైన మెటీరియల్‌ను అందిస్తున్నప్పటికీ అధికార్ల నిర్లక్ష్యానికి కారణమేమిటని ప్రశ్నలవర్షం కురి పించారు. అలాగే కాలనీకి సంబంధించి ఏర్పాటుచేస్తున్న ఆయా మౌళిక వసతులపై ఆయా శాఖల అధికార్లను వివరణ కోరారు. అలాగే స్థానికులు కాలనీకి సమీపంలో ఉన్న క్వారీతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పడంతో తక్షణమై సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికార్లను ఆదేశిం చారు. అలక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జె.సీతారామారావు, తహశీల్దార్ ఎ.శ్రీనువాసరావు, ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనువాసరావు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ దుర్గా ప్రసాద్, గ్రామ సర్పంచ్ సిరిగిరిశెట్టి కృష్ణ మోహన్, స్థానిక నాయకులు పప్పల ఈశ్వరరావు, బొబ్బిలి రాజు, ఒమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది. సంస్కృత భాష పలికినప్పుడు బ్రెయిన్‌లోని కణా లు ఉత్తేజితమవుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

# నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లో మెగా గ్రౌండింగ్

### జేసీ కల్పనా కుమారి, ఇంఛార్జి ఆర్డీవో అనిత, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు



నర్సీపట్నం: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మెగా గ్రౌండింగ్ హౌసింగ్ నిర్మాణ పనులకు అధికారుల సన్నద్ధం కావాలని హౌసింగ్ జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పిలుపునిచ్చారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో మంజూరైన 13, 877 ఇళ్లకు సంబంధించి పాయకరావుపేట, ఎలమంచిలి, నర్సీపట్నం నియోజకవర్గంలోని పలు మండలాల అధికారులతో మున్సిపల్ కమిషనర్లతో, సమీక్ష సమావేశాన్ని నర్సీపట్నం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి లేఅవుట్ లో ముందుగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మౌలిక వసతులు పూర్తయిన లేఅవుట్లలో గ్రౌండింగ్ చేయడానికి అధికా రులు సమాయత్తం కావాలి అన్నారు . ఇంచిర్జి ఆర్ డి ఓ అనిత మాట్లాడుతూ అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకుండా కలిసి పనిచేసి



వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు, హౌసింగ్ పీడీ పి శ్రీనివాస్ క్షుణ్ణంగా మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు,ఏఈ జి కే యస్ నాయుడు, ఇతర శాఖల అధికారులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది,ఎంపీడీవోలు పాల్గొన్నారు...

# హైపో క్లోరైడ్ పరికరాన్ని ఉచితంగా అందజేసిన అవినాష్ సావే పౌండేషన్ ట్రస్ట్




మాధవధార : కరోనా వ్యాధి నియంత్రణకు ఉపయోగపడే హైపో క్లోరైడ్ పరికరాన్ని అవినాష్ తావే ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కూన వెంకట్రావు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి యు ఎస్ ఎన్ రాజు కు ట్రస్టు తరపున ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ నియంత్రణకు డివైఎఫ్ఐ నాయకులు అన్ని ప్రాంతాలలో ఇంటింటా హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేసి ఎంతో మంది ప్రజలకు కరోనా వైరస్ రాకుండా పలు చర్యలు చేపట్టారని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పూర్వ నాయకులు పీవీ రమణ, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ శ్రావణ్ కుమార్, విశ్రాంత షిప్ యార్డు ఉద్యోగి కె సుధాకర్ రావు, పోర్టు ఉద్యోగి కె సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు నాయిని బాబు, మహిళా నాయకురాలు పి శ్రీదేవి, ట్రస్టు సభ్యులు ఎస్ ధనుంజయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో పట్టపగలు దారుణహత్య



విజయవాడ: బెజవాడలో నేరాగాళ్లు రెచ్చిపోతున్నారు. పట్టపగలే నడిరోడ్డుపై ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది. విజయవాడ దుర్గ అగ్రహారంలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో నరికారు. తీవ్రంగా గాయపడిన బాధితుడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు కండ్రిగకు చెందిన రామారావుగా గుర్తించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం వివరాలు సేకరిస్తున్నారు. సమీపంలో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఆర్థిక విభేదాలా, వివాహేతర సంబంధమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కవి సమయం

## విజయ రహస్యం

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

కవిత రచన :
సి.ప్రతాప్

# పంచాంగం

| మాసం : జ్యేష్ట; తిథి : విదియ రా.8.26; పూర్వాషాడ ఉ.6.38; ఉత్తరాషాడ ఉ.5.30; వ.మ.2.15ల 3.46 | శనివారం 26-06-2021 |
|---|---|

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవు తాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయో జనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : నిరుద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘ టనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారా లలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది.

**మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టు బడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.



# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

# సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్వేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళాˆరమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దైవం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబు తున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణా మయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

# అర్హత కలిగిన లబ్దిదారులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాల పంపిణీ చేసిన మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ



పాడేరు : భాను మినుములూరు అడవుల్లో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలు (ఆర్.ఓ.ఎఫ్.ఆర్) సర్పంచ్ శ్రీమతి లంకెల చిట్టమ్మ గారి ఆధ్వర్యంలో సుమారు 89 లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ గిరిజనుల కష్టాలు తెలుసుకుని అటవీ శాఖ అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురుకాకుండా పోడు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ ఆర్వోఎఫ్ఆర్ (రికార్డ్స్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్) కింద పట్టాలివ్వాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నిర్ణయం చాలా ఆనంద దాయకం అని తెలిపారుపట్టాలు పొందడం ద్వారా గిరిజనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకునేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి,ఎం.ఎల్.ఏ కొట్టగుల్లీ భాగ్యలక్ష్మి గారికి సర్పంచ్ మరియు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ చిన్ని గారు,వి.ఆర్.ఓ.సీత గారు, వాలంటీర్లు,వార్డుమెంబర్లు పాల్గొన్నారు..

# మడుతూరులో భవననిర్మాణ పక్షోత్సవాలు



అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవనాలను త్వరగా పూర్తిచేయాలని ఎంపీపీ అభ్యర్థి కోన లచ్చన్న నాయుడు (బుజ్జి) అన్నారు . శుక్రవారం ఆయన మడుతూరు గ్రామంలో భవననిర్మాణ పక్షోత్సవాలు కార క్రమంలో బాగంగా నిర్మాణంలో ఉన్న గ్రామ సచి వాలయం, రైతు భరోసా కేంద్రాలను సర్పంచ్ మోటూరు సంజీవ్, ఎంపిటీసీ అభ్యర్థి శనివాడ జువ్వల నాయుడు లతో కలిసి పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయ కులు తోట వెంకటేష్, ఉప సర్పంచ్ చిన్ని గోవింద్, జె శివ, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు




సబ్బవరం : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విఆర్వో శేషు హెచ్చరించారు. మండలంలో భూముల విలువ పెరగడంతో భూ కబ్జాదారులు ఎక్కువైనారు. ప్రభుత్వ భూములు ప్లాట్లుగా వేసి కబ్జాదారులు మొదలు పెట్టారు, పెదగొల్లలపాలెం పంచాయతీలో విప్పాక అగ్రహారం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 2-2 లో ప్రభుత్వ భూమి విప్పాక చెరువు నందు ప్రభుత్వ భూమి 0.40 సెంట్లు భూముల్లో 12 ప్లాట్లు వేసి అమ్మినట్లుగా రెవిన్యూ సిబ్బందికి తెలయగా వెంటనే విఆర్వో శేషు సిబ్బందితో గురువారం వెళ్లి పరిశీలించి ప్రభుత్వ భూమి నందు వేసిన ఫ్లాట్ లో రాళ్లను తొలగించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను వేయడం జరిగిందని విలేకరులకు తెలిపారు.

# గిరిజనుల భూములు, అడవులు కాపాడండి

## పీవో ఐటీడీఏ ఆర్.గోపాలకృష్ణకి సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కీల్లో సురేంద్ర విజ్ఞప్తి



పాడేరు : పాడేరు ఐటీడీఏ అఫిస్ లో శుక్రవారం డుంబ్రిగుడ మండలం కొల్లపుట్ పంచాయితీకి చెందిన ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు సమస్య పరిష్కరించి కొల్లపుట్ పంచాయితీ డెక్కపారు, బొడ్లమామిడి, నిత్తమామిడి, తదితర గిరిజనుల భూములు, అడవులు కాపాడాలని, ఆయా ప్రాంతములో శాశ్వతంగా ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులు ఏర్పాటు చేసి గిరిజన భూములు, అడవులు కాపాడాలని గౌరవనీ యులు పీవో ఐటీడీఏ ఆర్.గోపాలకృష్ణకి సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కీల్లో సురేంద్ర ఆధ్వర్యంలో

సరిహద్దు సమస్యలపై వివరించడమైనది. పీవో సరిహద్దు సమస్య పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇవ్వడమైనది.

ఈ కార్య క్రమంలో కొల్లపుట్ ఛార్పంచ్ పి.రామమూర్తి, మాజీ ఛార్పంచ్ జి.సుందర్ రావు, మాజీ ఎంపీటీసీ కె.భీమా రావు, కె.రాజు, జి.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు గ్రామాల్లో నిత్యావసర వస్తువులు పంపిణీ

## కోవిడ్ రిలీఫ్ ఫుడ్ సర్పంచ్ పూజశేఖర్ చేతులు మీదుగా డిస్ట్రిబ్యూషన్



పరవాడ : డిజిటల్ ఎంపవర్మెంట్ ఫౌండేషన్ ఆద్వర్యంలో శుక్రవారము పరవాడ మండలం లోని ఏడు గ్రామాల్లో వంద కుటుంబాలకు నిత్యవసర వస్తువులని పంపిణీచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భరణికం నూతన సర్పంచ్ పెదశెట్టీ పూజశేఖర్ హజరై అమె చేతులుమీదగా ప్రతి గ్రామం నుండి నిరుపేద కుటుంబాలని గుర్తించి వారికి నిత్యవసర 9 వస్తువులు 3కేజీల గోధుమపిండి, 1 కేజి అయిల్, పప్పు మరియు పంచదార, కారం, ధనియాల పొడి, పసుపు, 2కేజిల బియ్యం, ఉప్పు తదితర నిత్యవసర సరుకులును అందజేశారు. అనంతరము సర్పంచ్ పూజశేఖర్ మాట్లడుతూ డిజటల్ ఎంపవర్మెంట్ సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో ...

సంస్థ ప్రతినిదులు ప్రాజెక్టు అఫీసురు తిరుపతి,వార్డ్ నెంబర్ జెర్రిపోతుల రవికుమార్, ఫీల్డ్ కోఆర్డెనేటర్ తాతరావు మరియు కోఆర్డినేటర్స్ కోరుకొండ శ్రీనువాస రావు, రవి, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి నియామకాలు





శ్రీకాకుళం : జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట శ్రీనివాస్,కార్యదర్శిగా ఆమదాలవలస మండలం లొద్దలపేట గ్రామానికి చెందిన చిగిలిపల్లి రాజేష్ ను నియమించినట్లు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం ఉత్తర్వులు జారీ చేశారు,ఈ ఉత్తర్వుల్లో జిల్లా కన్వీనర్ గురుగుబెల్లి దామోదర రావు సూచనలు మేరకు ఈ నియామకానికి శ్రీకారం చుట్టామని అన్నారు. యువకులు,కార్యశీలురైన కొత్తకోట శ్రీనివాస్, రాజేష్ ల నియామకం వల్ల జిల్లాతో పాటు బూర్జ, సరుబుజ్జిలి, లక్ష్మ నర్సు పేట మండలాల్లో సీఆర్పీఎఫ్ కి మంచి పట్టు సాధిస్తారన్న నమ్మకంతో ఈ నియామకాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు, సీతారాం, దామోదర రావులు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సీఆర్పీఎఫ్ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీనివాస్, కార్య దర్శి చిగిలిపల్లి రాజేష్ లు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్త ఫోరం బలోపేతంలో భాగంగా శ్రీకాకుళం జిల్లాల్లోనూ నూతన నియామకాలు చేపట్టారని అన్నారు. రాష్ట్ర కన్వీనర్, జిల్లా కన్వీనర్లు తమ నియామకంతో తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనదైన శైలిలో అడుగులు వేస్తూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. వీరిరువురి నియామకం పట్ల జిల్లాలోని ఎన్జీఓ ప్రతినిధులు, సన్నిహితులు,ఫోరం ,కార్యదర్శి నానుపాత్రుని రవి,ఇతర ఫోరం ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# పరిష్కార వేదికగా లోక్ అదాలత్




కాకినాడ : వివిధ కోర్టు వివాదాలకు అత్యంత పరిష్కార వేదికగా లోక్ అదాలత్ కీలకపాత్ర వహిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది యనమల రామం అన్నారు.సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పలువురు పంతాలకు,పట్టింపులకు పోయి కేసులు పెట్టుకుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.అటువంటి వారి మధ్య రాజి చేయడమే లోక్ అదాలత్ లక్ష్యమని అన్నారు.ఇరు పార్టీలు రాజీ పడటం వలన కాలయాపన తగ్గుతుందన్నారు. మధ్యవర్తిత్వం అనేది ఇరు పార్టీలను నొప్పించకుండా తీర్పు వెలువరించే ఒక మహత్తర ప్రక్రియ అని అన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులు సైతం పరిష్కారం అవుతున్నాయని అన్నారు.లోక్ అదాలత్‌లో తీర్పు పొందిన కేసులకుపై కోర్టులకు వెళ్లే హక్కు ఉండదని అన్నారు.జూలై 10న జరుగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని యనమల తెలిపారు.ఈకార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, బాపిరాజు, శిరీష,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవ సంఘం ఆర్థిక సహాయం



భీమునిపట్నం : తగరపువలస గ్రంధాలయం వీధిలో ఉంటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాదాబత్తుల శ్రీను రూపల కుమార్తె వివాహం కోసం పద్మశాలి సేవ సంఘం వారు ఇరవై వెలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్ , పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ తమ్మిన రామ లక్ష్మణ, గౌరవ అధ్యక్షులు మాదాబత్తుల గురునాథ్, కొప్పల అప్పారావు (రాధిక), సెక్రెటరీ కోసురు మురళి క్యాషియర్ తమ్మిన ప్రసాద్, తమ్మిన శంకర్, చింతల ఋషి, కొప్పల కృష్ణ, జోగ అప్పారావు, కల్లూరి తరుణ్, తది తరులు పాల్గొన్నారు.

# అరుదైన కంతికి శస్త్ర చికిత్స

విశాఖపట్నం : అనిల్ నీరుకొండ వైద్యశాలలో, ప్రపంచ వైద్య చరిత్రలో నమోదైన అతి తక్కువ కేసులు (5-6) ఒకటైన డెర్మోయిడ్ గర్భసంచి ముఖద్వారము (గ్రీవము) ప్రక్కన 12×12 సెం॥మీ పరిమాణములో ఉన్న కంతిని తొలగించినారు. ఇది క్రింది నుండి పొట్ట క్రింది భాగం దాకా పెరిగి విస్తరించియున్నది. ఈ కంతిని స్త్రీ వైద్యవిభాగం వైద్యులు డాఎ సూర్య ప్రభ, డా.రామచంద్ర శస్త్ర చికిత్స విభాగం, డా. రామ్ కుమార్, డా. పైడి ప్రభు సంయుక్తంగా నిర్వహించినారు.డా. లలితా భవాని,డా.అపర్ణ పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఈ కేసును సిద్ధం చేశారు.

# పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించాలి : - సీపీఎం



గాజువాక : పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించాలని సీపీఎం నాయకులు సుబ్బారావు డిమాండ్ చేశారు. 69వ వార్డు కాపు తుంగ్లం, రెడ్డి తుంగ్లం సచివాలయ్యాల ఆవరణలో ఆస్తి పన్ను కు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆస్తి పన్ను ప్రతిఒక్కరికి భారంగా ఉండబోతోందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను పెంచడం ఎంతవరకు సబబు కాదన్నారు. ఇప్పుడు కడుతున్న పన్ను సుమారు 10 రేట్లు పెరిగడం వలన ప్రజలకు పెనుభారంగా ఉండబోతోం దని హెచ్చరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఆస్తి పన్ను నిర్ణయంలో మరోసారి పునరలోచించి ప్రజలకు మేలు చేకూర్చాలని కోరారు, కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ర్యక్రమంలో సీపీఎం నాయకులు మాలక్ష్మి, గోళగాని అప్పారావు పాల్గొన్నారు.

## పాలసంఘం అధ్యక్షులుగా నారపిన్ని అప్పారావు



పరవాడ : పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిధి నక్కవాని పాలెం గ్రామం లో గురు వారం విశాఖ డైరీ పాల సొసైటీ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. పి.ఎస్ అక్కిరెడ్డి అప్పారావు మరియు పాల సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నారపిన్ని అప్పారావు (లచ్చన్న) పోటీ చేసి గెలుపొందారు.ఎన్నిక అనంతరం నారపిన్ని అప్పారావు మాట్లా డుతూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలిపారు.


## విముక్తి కాలనీలో జీసస్ గ్రేస్ మినిస్ట్రీస్ అన్న వితరణ



కాకినాడ : జీసస్ గ్రేస్ మినిస్ట్రీస్ ఫౌండర్ వెన్నపు పాల్ ఆధ్వర్యంలో కోవిడ్ సెకండ్ వేవ్‌లో విముక్తి కుష్టి వ్యాధి గ్రస్థులు సుమారు వంద మందికి ఆహారపొట్లాలు పంపిణీచేశారు.ఈ సందర్భంగా జీసస్ మినిస్ట్రీస్ ఫౌండర్ వెన్నపు పాల్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండు సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలను ఆదుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వెన్నపు శ్యామ్ సురేష్, సంతోష్ రాజు,మారె లక్ష్మీనారాయన తదితరులు పాల్గొన్నారు.



## జులైలో ఈ-సెట్ ప్రకటన



జేఎన్‌టీయూ : డిప్లొమో పూర్తిచేసిన విద్యార్థులు ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించే ఈ-సెట్-2021పై యంత్రాంగం సమీక్ష నిర్వహించింది. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఈ-సెట్ నిర్వహించాలని నిర్ణయించారు. ఉపకులపతి రంగజనార్దన్, ఈసెట్ కన్వీనరు శశిధర్ అధ్యక్షతన వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించారు. జులై మొదటి వారంలో ఈ-సెట్ ప్రకటన ఇవ్వాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. డిప్లొమా పరీక్షలు షెడ్యూల్‌ను ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేయనున్న దృష్ట్యా ఆమేరకు ఈ-సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబరు రెండో వారంలో ఈసెట్ నిర్వహించే అంశంపై చర్చించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఈ-సెట్ మాజీ కన్వీనరు భానుమూర్తి, ఆచార్య దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## వచ్చే నెల 8న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభం

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న జేసీ నిశాంత్‌కుమార్, జేడీఏ రామకృష్ణ



రాయదుర్గం : జిల్లాలో ఏడు ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను జులై 8న ప్రారంభిస్తున్నట్లు జేడీఏ రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్మిస్తున్న ల్యాబ్‌ను జేసీ నిశాంత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాయదుర్గం, ఉరవకొండ, పెనుకొండ, కొత్తచెరువు, నార్పల, తాడిపత్రి, మడకశిర, ధర్మవరంలలో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను ఒక్కొక్కటి రూ.70 లక్షలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌బీకేలకు వచ్చిన విత్తనాల నాణ్యతను సకాలంలో నిర్ధారించి రైతులకు అందించేందుకు ల్యాబ్‌లు తోడ్పడుతాయన్నారు. నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేందుకే ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ఆర్‌బీకేల ద్వారా 2.32 లక్షల క్వింటాళ్ల వేరుసెనగ కాయలను, 7వేల క్వింటాళ్ల కంది, ఆముదం తదితర విత్తనాలను సరఫరా చేసినట్లుగా జేడీఏ పేర్కొన్నారు.

## భవన నిర్మాణ పనులు పరిశీలన



అచ్యుతాపురం : మండలంలో దోసూరు గ్రామంలో భవన నిర్మాణ పక్షోత్సవాలు కార్య క్రమంలో బాగంగా శుక్రవారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎంపీపీ అభ్యర్థి కోనా లచ్చన్న నాయుడు (బుజ్జి), మార్కట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు గండి అప్పారావు, రాజు, చిన్ని పంతులు, ప్రసన్న కుమార్, అప్పలరాజు, సత్య నారాయణ, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో.... నారా లోకేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మెంటల్ మేనమామ జగన్ రెడ్డి...విద్యార్థులకు అసలు సిసలైన మేనమామ నారా లోకేష్ అన్న తామర్ల సత్యనారాయణ అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు



పాడేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పోరాటానికి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు రద్దు చేయడాన్ని హర్షిస్తూ నారా లోకేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో కుమ్మరిపుట్టు గ్రామంలో నిర్వహించడ మైనది తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తరపున నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు దుడ్డు వినోద్ కుమార్, నందిష్ కుమార్, పాంగి శేషగిరి, ఉదయ్ కిరణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన భీమిలి జోనల్ కమిషనర్ గోవిందరావు కు భీమిలి పద్మశాలి సంఘం సన్మానం



భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ జోనల్ కార్యాలయం లో కమిషనర్ గా విధులు నిర్వహించినగోవిందరావు కు భీమిలి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, జోనల్ కమిషనర్ గా పనిచేసిన 2 సంవత్సరాల కాలంలో భీమిలి జోన్ అభివృద్ధికి గోవిందరావు చేసిన సేవలను అధ్యక్షులు శ్రీనివాసరావు కొనియాడారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బడిగింటి నీలకంఠం, సంఘం గౌరవ అధ్యక్షులు గిడుతూరి సూర్యనారాయణ, కోశాధికారి మీసాల శ్రీనివాసరావు, గిడుతూరి సూర్యనారాయణ, గిడుతూరి శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై మరింత అప్రమత్తం

సమావేశంలో పాల్గొన్న రాజకుమారి, అదనపు ఎస్పీ, డీఎస్పీలు



విజయనగరం : మహిళల భద్రతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గౌతమ్ సవాంగ్ సూచించారు. దిశ యాప్‌పై అవగాహన కల్పించే అంశంపై చర్చించేందుకు అన్ని జిల్లాల పోలీసు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. విద్యాసంస్థలు, గ్రామాలు, వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు, దిశ యాప్ ఉపయోగాలు, డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని తెలియజేయడం, పోలీసుస్టేషన్‌కు వచ్చిన వారికి సత్వర న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మహిళలకు మరింత భరోసా కల్పించేలా కార్యాచరణ, ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. అదనపు ఎస్పీ పి.సత్యనారాయణరావు, దిశ డీఎస్పీ టి.త్రినాథ్, ఆర్.శ్రీనివాసరావు, ఎన్.రామారావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బిల్డింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

డిఈఓని కోరిన దారెల సర్పంచ్ పి.పి.ఆర్.స్వామి



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ చీవుకుచింత, రంగిలసింగి స్కూల్ బిల్డింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డీఈవో రామలింగేశ్వర రావుకి సర్పంచ్ పాంగి పాండురంగస్వామి కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ రంగిలీసింగి చీవుకుచింత గ్రామాల్లో స్కూల్ బిల్డింగ్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాల నూతన భవనాలు వెంటనే సాంక్షన్ చేయించే విధంగా చూడాలని స్కూల్ రీఓపెనింగ్ అయిన తరువాత విద్యా ర్థులు ఇబ్బంది పడితే కచ్చితంగా విద్యార్థు లందరినీ ఐటీడీఏ ముందు తీసుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని అధికారుల నిర్ల క్ష్యంగా ఉండటం వల్లే స్కూల్ బిల్డింగ్ ఇంకా మంజూరు చేయలేదని అధికారులు స్పందించి తాత్కాలిక రేకుల షెడ్లు అయినా నిర్మించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈవో రామలింగేశ్వర రావుని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు.

## మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు

35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : 35వ వార్డు సమస్యల పరిష్కారం లో భాగాంగా మేయర్ కి కమిషనర్ కి పూర్ణా మార్కెట్ గేట్ లు మరియు ట్రాఫిక్ బారికేడీలు తెరవలని 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు కౌన్సిల్ సమావేశంలో కోరారు. వెంటనే స్పందించిన మేయర్, కమిషనర్ 4వ జోన్ జెడ్ సి రమణ కి 1 టౌన్ సీఐ వెంకటనారాయణ కి ఆదేశాలు జారీ చేశారు రేపు ఉదయం 9 గంటలకు పూర్ణా మార్కెట్ అన్ని గేట్ లు తెరచి మార్కెట్ లో యథావిధిగా వ్యాపారులు వ్యాపారం ఉదయం 6 నుంచి సాయంత్రం 5 వరకు వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించారు. పూర్ణా మార్కెట్ వ్యాపారులు తరుపున 35వ వార్డు కార్పొరేటర్ మేయర్ కి కమిషనర్ కి అధికారులు కి ధన్యవాదాలు తెలిపారు.

## జివియంసి భీమిలి జోన్ 1వ వార్డులో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుల చిత్ర పటాలకి పాలాభిషేకం



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 1వ వార్డులో బాలాజీ నగర్ సచివాలయంలో వరుసగా రెండవ ఏడాది వై,యస్,ఆర్ చేయూత పథకం ద్వారా రూ.18.750 ఆర్థిక సహాయం అందజేసిన శుభసందర్భంగా బాలాజీ నగర్ సచివాలయంలో వై, యస్, ఆర్, చేయూత పథకం లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై,ఎస్.జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చిత్ర పటానికి. పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ మహేష్ , పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని చినబాబు, పట్టణ ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్ పందిరి విజయ్, గంట్రెటి ఈశ్వర రావు, తమ్మిన అశోక్,పిల్లా త్రినాద్, బంక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మూడో దశ ఎదుర్కొనేందుకు సిద్ధం

వైద్యులతో సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి పర్యవేక్షకుడు మేడా ఆత్మారామ్



అనంతపురం : 'కొవిడ్ మూడో దశ మొదలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరికలు వస్తున్నాయి. ఒకవేళ ప్రబలితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందాం. వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్.. వంటి వాటిని సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని'.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్‌ఛార్జి వైద్య పర్యవేక్షకుడు ఆచార్య మేడా ఆత్మారామ్ తెలిపారు. ఆయన అత్యవసర సమీక్ష జరిపారు. చిన్నపిల్లల విభాగం, పెథాలజీ, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ తదితర విభాగాల హెచ్ఓడీ, వైద్యులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మూడో వేవ్‌లో ఎక్కువగా పిల్లలు కరోనా బారిన పడతారన్న సమాచారం వస్తోంది. పిల్లలకు తగిన వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. చిన్నపిల్లల విభాగం రెండో అంతస్తులో ఉంది. లిఫ్టు పనులు వేగంగా చేపట్టాలని ఏపీఎంఎస్ఐడీసీ డీఈ శ్రీనివాసులుకు సూచించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నీరజ మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ విశ్వనాథయ్య, ఉప ఆర్ఎంఓ డాక్టర్ వైవీరావు, క్యాన్సర్ ఆస్పత్రి, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కన్నెగంటి భాస్కర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ ప్రొఫెసర్లు నవీద్ అహమ్మద్, నవీన్‌కుమార్, జగన్నాథ్, ఎండ్లూరి ప్రభాకర్, స్వర్ణలత, సర్దార్ సుల్తానా, వైద్యులు రాంకిషోర్, ప్రవీణ్‌దీన్‌కుమార్, ఆస్పత్రి మేనేజర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండరు కు వ్యతిరేకంగా నిరసన ధర్నా



విశాఖపట్నం : బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండరు కు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ మాట్లాడుతూ 5 లక్షల మంది అభ్యర్థులు గ్రూప్ 2 ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్నారని, తీరా 36 పోస్టులు మాత్రమే ఉన్నాయి అని ప్రకటించడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. వీటి సంఖ్య కూడా భారీగా పెంచాల్సిన అవసరం ఉందని, నిరుద్యోగులుగా ఉన్న ఇంజనీర్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఇంజనీర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారని, వీటిని వెంటనే జాబ్ క్యాలెండర్ లో ప్రకటించాలని అన్నారు. హామీ ఇచ్చిన విధంగా 2,40,000/- ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిన కారణంగా ప్రజలు వారికి బుద్ధి చెప్పి గద్దెదించిన విషయం గుర్తు తెచ్చుకోవాలని భారతీయ జనతా యువమోర్చా హెచ్చరిస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ పునః పరిశీలన చేసుకొని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను ప్రకటించి భర్తీ చేయాలని అలాగే ఉద్యోగాల కోసం ఉద్యమిస్తున్న యువతపై పెడుతున్న తప్పుడు కేసులు తీసివేయాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేస్తుందని, లేని పక్షాన నిరుద్యోగ యువత, ప్రజలు, విద్యావంతుల ను సంఘటితం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని బలపరిచి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా పోరాటం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అరకొర జాబ్ క్యాలెండర్ ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా ని టూ టౌన్ పోలీసులు అడ్డుకొని అత్యుత్సాహంతో వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తూ అక్రమ అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయించారని, ఏసీపీ హర్షిత గారు మరియు సిఐ సోమశేఖర్ గారు బెదిరింపులకు గురి చేసి మా యొక్క పోరాటపటిమను అణచివేసే ప్రయత్నం చేశారని, ఏకవచనంతో సంబోధిస్తూ పగబట్టిన రాజకీయ నాయకుడిలా ప్రవర్తించారని, ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని, ఎన్ని విధాలుగా మమ్మల్ని ఇబ్బంది పెట్టినా 2,40,000/- వేల ఉద్యోగాల తో సంపూర్ణ జాబ్ క్యాలెండర్ వచ్చేవరకు మా పోరాటం ఆగదని సురేంద్ర మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కాళ్ళ అశోక్ మరియు ఇతర బీజేవైఎం నాయకులూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





*శ్రీ శ్రీ సాయి సరిగమప సేవా సంస్థ కరోనా సహాయ కార్యక్రమాలలో భాగంగా విశాఖపట్నం రైల్వే స్టేషన్,ఆర్ టీ సీ కాంప్లెక్స్ ప్రాంతంలో ఉన్న అన్నార్థులకు ఆహార పదార్థాలు., పండ్లను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి స్వయంగా పంపిణీ చేశారు.శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలంటే మీ మీ సహాయ సహకారం ధన, వస్తు రూపంలో శ్రీ శ్రీ సాయి సరిగమప సేవా సంస్థ కు అందించ వలసినదిగా మనసారా కోరుకుంటున్నా మని హర్ష వల్లీ తెలియజేశారు..*

## సచివాలయం వాలంటరీ వ్యవస్థలను ప్రతిపక్షాలు రద్దు చేయాలనడం బాధాకరం

### -సచివాలయం, వాలంటరీ వ్యవస్థల ద్వారా యువతకు ఉపాధి



గాజువాక: 2 లక్షల 50 వేల మంది వాలంటరీ, లక్ష యాభై వేల సచివాలయం యువతీ, యువతకు ఉపాధి కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందని వైసీపీ గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పేర్కొన్నారు. 87 వ వార్డు సచివాలయం, వాలంటరీ సిబ్బందితో వార్డు ఇంచార్జ్ కోమిటి శ్రీను వాసు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న గాజువాక నియోజక వర్గం వైఎస్సార్ సీపీ ఇంఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేసంతో సుమారు రెండు లక్షల యాభై వేల మంది వాలంటరీ, లక్ష యాభై వేల సచివాలయం లలో యువతీ, యువతకు ఉపాధి కల్పించిన ఘనత ఒక్క మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే చెందుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ఉపాధి కల్పించారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సెవలు అందిస్తున్న ఇటువంటి వ్యవస్థ ను తొలగించాలని, పర్మినెంట్ చేయకూడదని కోర్టుకు వెళ్ళడం అన్యాయమని ఆవేధన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత కోసం మొట్ట మొదటి సారిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కేవలం ప్రభుత్వము పై కుట్ర పన్నెందుకు బురద జల్లే కార్య క్రమం పెట్టుకుని అందులో సచివాలయం, వాలంటరి వ్యవస్త లో ఉపాధి పొందుతున్న యువతను భలి చేసే స్వార్థ ప్రయోజనాల ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 87 వ వార్డు ఇంఛార్జ్ కోమటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకటవ తేదీన అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటికి వెళ్లి ఫించన్లును అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే, అలాగే ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అవుతుందనీ అన్నారు. ఇటువంటి సేవలు అందిస్తున్న వ్యవస్థపై కుట్ర పూరిత వ్యాఖ్యలు దారుణమని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్నంత కాలం సచివాలయం, వాలంటరీ ఉద్యోగులకు ఏటువంటి ఇబ్బంది ఉండదని అది మీ చేతుల్లోనే ఉందని అన్నారు.

ఈ కార్య క్రమలో కోమటి శ్రీనివాస్, కే రమాదేవి ఏన్నటి రమణ, ముద్దపు దామోదర్ ,వడ్లపుడి ఈశ్వర్ రావు ,దుగ్గపు దానప్పలు, కే పరిపల్లి, ఆడారి శ్రీను , ఎస్ పాపారావు , బోండా గోవింద్రాజులు, విజయాకుమార్ గిరాడ అప్పన్న , పూడి ఆనంద్, డి బ్రంమ్మ్మ , కే రమేష్ ,ఎస్ కనక రాజు, ఎస్ నాగరాజు, సీతరామ రాజు, డి కనక రాజు, యూసీడి సీఈఓ బాను, సచవాలయ సిబ్బంది, ఆరోగ్యం సిబ్బంది, వాలంటీర్, తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో శుక్రవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆద్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్ మరియు ఆలయ అర్చకులు ప్రయాగ.రాంబాబు తదితరులు హెూమంను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. పండితులు గణపతి పూజ,పుణ్యాహవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు, మూల మంత్ర జపములు పఠించారు. అనంతరం 11 గంటలకు పవిత్ర హెూమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణస్వామి మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు అందజేశారు.



## ఏపీ ప్రభుత్వంపై ఎన్జీటీ ఆగ్రహం

దిల్లీ: రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో ఏపీ ప్రభుత్వంపై జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా పనులు చేపడితే జైలుకు పంపుతామని ఏపీ సీఎస్‌ను హెచ్చరించింది. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో పర్యావరణ అనుమతులు లేకుండా ముందుకెళ్లొద్దంటూ గతంలో ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలను ఉల్లంఘిస్తూ పనులు చేపడుతున్నారంటూ తెలంగాణ వాసి గవినోళ్ల శ్రీనివాస్ ఎన్జీటీలో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఎన్జీటీ చెన్నై ధర్మాసనం.. ఏపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, చెన్నైలోని కేంద్ర పర్యావరణ శాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జులై 12కి వాయిదా వేసింది.

# ఇళ్ళ నిర్మాణాలకు
# విద్యుత్, తాగునీటి సౌకర్యాలను శరవేగంగా కల్పిస్తున్నాం

**- మల్లాయిపాలెం లేఅవుట్ లో మంచినీటి బోరు ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ నివాస్ ను సత్కరించిన మంత్రి కొడాలి నాని**





గుడివాడ : వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన విద్యుత్, తాగునీటి సౌకర్యాలను శరవేగంగా కల్పిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శుక్రవారం గుడివాడ పట్టణంలోని 7,700 మంది పేదలకు గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెంలోని వైఎస్సార్ జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ జే నివాస్ తో కలిసి మంత్రి కొడాలి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి మంచినీటి బోరును ప్రారంభించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రూ.1.80 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మల్లాయిపాలెం లేఅవుట్లో 22 బోర్లను ఏర్పాటు చేసి ఇళ్ళనిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ కనెక్షన్లను కూడా ఇస్తున్నామని తెలిపారు. కాగా రాష్ట్రంలో 3.03 లక్షల ఇళ్ళ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందన్నారు. వచ్చే జూలై 10 వ తేదీ నాటికి 7 లక్షల ఇళ్ళ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. 2022 జూన్ నాటికి మొదటి విడత ఇళ్ళ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ఇళ్ళ నిర్మాణంలో నాణ్యత నిర్ధారణ కోసం ఇంజనీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 9,024 రూరల్, అర్బన్ లేఅవుట్లలో తాగునీరు, విద్యుత్ సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో రూ.34 వేల కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలను సీఎం జగన్మోహనరెడ్డి కల్పిస్తున్నారని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున మౌలిక సదుపాయాలకు ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. పేదప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్ళపథకం ద్వారా ఏర్పాటవుతున్న కాలనీలను మంచి ప్రమాణాలున్న ఆవాసాలుగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఇదిలా ఉండగా అర్హులై ఉండి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఇంటి పట్టా కోసం దరఖాస్తులను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను 90 రోజుల్లో గా పరిశీ లించి ఇంటి పట్టాను అందజేయడం జరుగుతుందన్నారు. అవినీతి, పక్షపాతం, వివక్షతకు తావులేకుండా శాచ్యురేషన్ పద్ధతిలో ఇంటి పట్టాలను అందించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఇంటి స్థలం, ఇళ్ళు నిర్మించి ఇవ్వడం ద్వారా కనీసం రూ. 5 లక్షల ఆస్థిని పేదల చేతుల్లో ప్రభుత్వం పెడుతోందని అన్నారు.

ఇళ్ళ నిర్మాణం విషయంలో సమర్ధవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కొడాలి నాని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ జే నివాస్ ను మంత్రి కొడాలి నాని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, డ్వామా పీడీ గోర్జి సూర్యనారాయణ, గుడివాడ ఆర్డీవో జీ శ్రీనుకుమార్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన ఐఏఎస్ అమితా ప్రసాద్



అమరావతి : ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్, ఐఏఎస్ డా.అమితా ప్రసాద్ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ అమితా ప్రసాద్‌తో కాసేపు ముచ్చటించారు.



## కోహ్లి.. ఓ చాంపియన్.. తొలగిస్తే నేరం చేసినట్లే : గ్రేమ్ స్వాన్

లండన్: ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా ఓటమికి విరాట్ కోహ్లిని బాధ్యుడిని చేస్తూ సారథ్య బాధ్యతల నుంచి తొలగించాలనడం సరికాదని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ గ్రేమ్ స్వాన్ అన్నాడు. కోహ్లిని గనుక కెప్టెన్సీ నుంచి తప్పిస్తే క్రికెట్ పట్ల పెద్ద నేరం చేసినవారవుతారని వ్యాఖ్యానించాడు. అతడు వంద శాతం నిబద్ధతతో ఆడతాడని, అలాగే జట్టును ముందుండి నడిపిస్తాడని పేర్కొన్నాడు.

కేవలం సన్నద్ధలేమి వల్లే భారత జట్టు ఓడిపోయిందని, అంతేతప్ప ఇందుకు కోహ్లి కారణం కాదని చెప్పుకొచ్చాడు. కాగా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జట్టు కూర్పు సరిగ్గా లేనందుకు వల్లే పరాజయం పాలవ్వాల్సి వచ్చిందని, ఇందుకు కోహ్లినే బాధ్యత వహించాలని సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తాయి.

## ఫేస్బుక్ ఫేక్ అకౌంట్ లను గుర్తించండి

### ప్రముఖ సినీ నిర్మాత రామ్ గోపాల్



విశాఖ జిల్లా (నర్సీపట్నం) ఫేస్బుక్ ఫేక్ అకౌంట్లను గుర్తించి మెసెంజర్ ద్వారా డబ్బులు అర్జెంట్ గా కావాలని కోరే వారినుండి రక్షించండని ప్రత్యేకంగా కోరుతున్నట్లు ప్రముఖ సినీ నిర్మాత కర్రి రామ్ గోపాల్ విశాఖ జిల్లా నర్సీపట్నం నుండి కోరుతున్నారు. తన ఎకౌంటు హ్యాక్ చేసి తద్వారా కొంతమందికి మెసేజ్లు పంపడం ద్వారా అప్పటికే ఇద్దరు ముగ్గురు 10 వేల రూపాయల చొప్పున సదరు సూచించిన ఎకౌంటు పంపడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని తెలుసుకుని నర్సీపట్నం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మోసపోయిన స్నేహితుల విషయంలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువ మంది స్నేహితులు ఉండడంతో చాలామంది ఇటీవల కొంతకాలంగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నటు అందరూ గుర్తించాలని, కొత్తగా ఫ్రెండ్షిప్ రిక్వెస్ట్ లను చాలా క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని కోరుతున్నారు.

## మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

### - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి








విశాఖపట్నం :- మహిళా సాధికారతే జగనన్న లక్ష్యమని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం 4వ జోన్ 29వ వార్డు సచివాలయంలో, ఆ వార్డ్ కార్పొరేటర్ ఊరుకూటి నారాయణరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత మరియు జగనన్నతోడు పథకంలో భాగంగా రూ.13.10లక్షలు మహిళలకు మేయర్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అప్పటి సుదీర్ఘ పాదయాత్రలో స్వయంగా చూసి వారి సమస్యలను తెలుసుకున్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదగాలని, వారి అభివృద్ధి కొరకు చిరు వ్యాపారాలు చేయుటకు, ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశ్యంతో వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు లాంటి ఎన్నో పథకాలను పెట్టి, వారిని ఆదుకున్నారని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మేయర్ తెలిపారు.

## దేశంలోని లక్ష మందికి పైగా అధ్యాపకులకు అటల్ అకాడమీ శిక్షణ

### గీతం ఎఫ్.డి.పి. లో ఎ.ఐ.సి.టి.ఇ. డిప్యూటీ డైరక్టర్ వెల్లడి



సాగర్‌నగర్ : నూతన విద్యా విధానంలో భాగంగా దేశంలోని సాంకేతిక విద్యా సంస్థలు ఇతర విద్యాలయాలలో పనిచేస్తున్న 1.5 లక్షల మంది అధ్యాపకులకు శిక్షణ ఇచినట్లు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎ.ఐ.సి.టి.ఇ) కి అనుబంధంగా గల అటల్ అకాడమీ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్.గిరిధర్ లాల్ గార్గ్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, అటల్ అకాడమీ సంయుక్తంగా దేశంలోని కళాశాలల అధ్యాపకులకుఆన్ లైన్ లో నిర్వహిస్తున్న "జీవన నైపుణ్యాలఅభివృద్ధి " మేనేజ్ మెంట్ డవలప్ మెంట్ ప్రోగ్రాం (ఎఫ్.డి.పి ) ముగింపు సందర్భంగా శక్రవారం తేది.25.06.2021న ఆయన ముఖ్య అతిధిగా హజరయ్యారు. అధ్యాపకులకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం పై ముఖ్యంగా కృత్రిమ మేథ, బ్లాక్ చైన్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, డేటా సైన్స్, త్రీడి ప్రింటింగ్ వంటి అంశాలపై 25 రాష్ట్రాలలోని విద్యాలయాలలోని అధ్యాపకులకు 7000 మంది నిపుణులతో గత ఏడాది ఇచ్చిన ఆన్ లైన్ శిక్షణ ప్రపంచ రికార్డు గా నమ్మెదన్నిందన్నారు. గీతం వంటి ప్రసిద్ధ విద్యాలయాల అటల్ సహకారంతో ఈ సంవత్సరం మరిన్ని ప్రయెజనకర శిక్షణా కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించామన్నారు. అధ్యాపకులకు విధిగా జీవిత నైపుణ్యాలపై శిక్షణకు అటల్ అకాడమీ సమ ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అధ్యాపకులు ప్రతి ఒక్కరూ తమకు తాము ప్రత్యేకమైన నిపుణులుగా భావించుకుని సహజసిద్ధమైన వ్యవహారశీలిని వృత్తిలో విద్యార్థుల ఉన్నతికి ఉపయెగించాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిపుణుడు డాక్టర్ ,మ్రెహిత్ శర్మ మాట్లాడుతూ ప్రకృతిలో ఉండే క్రమ శిక్షణ మనిషిలో లోపించడం వల్లనే కరోనా వైరస్ ల వంటివి దాడి చేస్తున్నాయన్నారు. విశ్వంలో 700 మిలియన్ల సూక్ష్మ జీవులు, వైరస్ లు ఉన్నాయని వాటిని దరిచేరకుండా చూసుకోవాలంటే శారీరక, మానసిక క్రమశిక్షణ అవసరమని అది పతంజలి యెగమార్గం ద్వారా సాధ్యపడుతుందన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ఇ.ఇ.సి.ఇ. విభాగం అధిపతి డాక్టర్ సెవెన్త్ లైన్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఐదు రోజుల పాటు ఆన్ లైన్ లో నిర్వహించే ఈ శిక్షణను పూర్తి చేసిన వారికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎ.ఐ.సి.టి.ఇ) సర్టిఫికేట్ జారీచేస్తుందని కో-ఆర్డినేటర్ తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు ఈశిక్షణలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ఆసుపత్రులలో ఆక్సిజన్ పడకల సంఖ్య పెంచాలి

### - వెంటిలేటర్లు, సిలిండర్లు, మానిటర్లను ఏర్పాటు చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ పడకల సంఖ్యను పెంచుకోవాలని అందుకు అవసరమైన ప్రణాళికలు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరు జిల్లాలోని కె జి హెచ్, విమ్స్, ఆర్ సి డి, ఛాతీ ఆసుపత్రి, ఘోషా ఆసుపత్రి, మరియు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఆక్సిజన్ బెడ్లు, ఆక్సిజన్ సరఫరా ఏర్పాట్లు వివరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, వెంటి లేటర్లు, మానిటర్లు మొదలగు వాటి ప్రస్తుత సంఖ్య, వాటిని ఏమేరకు పెంచగలము అనే విషయముపై వైద్యాధికారులు, ఎపి ఎస్ ఎమ్ ఐ.డి.సి. అధికారులతో చర్చించారు. ఈ సందర్భముగా కలెక్టరు ఆసుపత్రుల వారీగా చర్చించి పలు సూచనలు చేశారు. ఎపి ఎస్ ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డి.ఎ.నాయుడును కె జి హెచ్ లోని వార్డులను స్వయంగా పరిశీలించి పడకల పెంపుదలకు, పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కె.జి.హెచ్.లో పీడియాట్రిక్ వెంటిలేటర్లు ఎన్ని కావాలో అంచనా వేయాలన్నారు. విమ్స్ ఆసుపత్రిలో పడకల సంఖ్య 650 కి పెంచాలని వాటికి ఆక్సిజన్ సరఫరాకు లైన్లను పరిశీలించాలన్నారు. ఛాతీ ఆసుపత్రిలో ఆక్సిజన్ బెడ్లు 50 కి పెంచాలన్నారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులపై సమీక్షస్తూ ప్రతి రోజు ఒక ఆసుపత్రిని పరిశీలించాలని డిసిహెచ్ఎస్ లక్ష్మణ రావును ఆదేశించారు. ఆక్సిజన్ బెడ్లు పెంచాలన్నారు.

అనకాపల్లి, పాడేరు, అరకు, నర్సీపట్నం లలోని జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, మరియు సి.హెచ్.సి.లలో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య పెంపుదల అందుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి పి.హెచ్.సి, కోవిడ్ కు సంబంధించి టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీటింగ్ విషయాలలో సమర్ధవంతంగా పని చేయగలిగేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో....

ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.వి. సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సూర్యనారాయణ, ఆసుపత్రుల జిల్లా కో ఆర్డినేటర్ డా. లక్ష్మణరావు, ఎపి ఎస్ ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డి.ఎ.నాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్ అలుపెరుగని పోరాటం చేశారు

### ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో పరీక్షల నిర్వహణకు మొండిగా ముందుకెళ్లిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే కానీ స్పష్టత రాలేదని ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. విద్యార్థులు, యువత తలుచుకుంటే ఏమైనా సాధిస్తారని మరోసారి నిరూపితమైందన్నారు. పరీక్షల రద్దు, విద్యార్థుల భవిష్యత్తు కోసం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రెండు నెలల పాటు అలుపెరుగని పోరాటం చేశారని.. సీఎం జగన్ మాత్రం మూర?ంగా వ్యవహరించారని మండిపడ్డారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో లోకేశ్ సఫలమయ్యారన్నారు. సీఎం జగన్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చించే సమయం దొరకలేదా? అని నిలదీశారు. ప్రధాని మోదీ సైతం పరీక్షల రద్దుకు నిర్ణయం తీసుకుంటే ఆ మాత్రం సమయం కూడా లేదన్నట్లు జగన్ వ్యవహరించారని అచ్చెన్నాయుడు ఆక్షేపించారు.

## పారిశుధ్యం లోపిస్తే సహించేది లేదు

### - జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన



విశాఖపట్నం : పారిశుధ్యం లోపిస్తే సహించేది లేదని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన శానిటరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఆమె నాలుగవ జోన్ 33వ వార్డు పరిధిలోని వివేకానంద కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా మన విశాఖను ఒక సుందర నగరంగా చూడాలని, అందుకు అందరూ సమిష్టిగా పని చేయాలని అన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ ప్రక్రియ ఉన్నచోట డంపర్ బిన్స్, లిట్టర్ బిన్స్ ను తొలగించి కొన్ని రోజులు బిన్స్ తొలగించిన ప్రాంతాలను పరిశీలించాలని, ఎవరైనా చెత్త ఆ ప్రాంతంలో వేసినచో వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలన్నారు. తడి-పొడి చెత్త పై మహిళలకు అవగాహన పెంచి, తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేసే విధానాన్ని వారికి తెలియపరచాలన్నారు. అనంతరం, అల్లిపురంలోని పలు ప్రాంతాలలో పర్యటించి బహిరంగ ప్రదేశాలలో చెత్త ఉండటం గమనించి, ఆ వార్డు శానిటరి ఇన్స్పెక్టర్, సచివాలయ శానిటరీ కార్యదర్శి పై ఆగ్రహంవ్యక్తం చేస్తూ, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రిని ఆదేశించారు. ఆంధ్ర యూనివర్సిటీ సర్క్యూట్ హౌస్, పోర్ట్ గెస్ట్ హౌస్, కిర్లంపూడి లే అవుట్, సాగర్ నగర్ తదితర

ప్రాంతాలలో కుక్కలు, పందులను వెంటనే తొలగించాలని సిటీ వెటర్నరి డాక్టర్ కిషోర్ ను ఆదేశించారు. పోర్ట్ గెస్ట్ హౌస్ కు వెళ్లే రహదారిలో పండ్లు, కాయగూరలు అమ్మే వ్యాపారులు, ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని వారిని అక్కడ నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ, సిటీ వెటర్నరి డాక్టర్ కిషోర్ ,పర్యవేక్షక ఇంజినీర్లు చిరంజీవి, గణేష్ కుమార్, ఎ.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 'అగ్రిగోల్డ్‌కు విజన్ ఎస్టేట్స్ బినామీ కాదు'

### హైకోర్టుకు తెలిపిన ఏపీ సీఐడీ

హైదరాబాద్: అగ్రిగోల్డ్ కేసుకు సంబంధించి ఇవాళ తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విజయవాడ లబ్బీపేటలోని అగ్రిగోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియకు హైకోర్టు ఆమోదముద్ర వేసింది. ఎస్‌బీఐ వేలంలో 1401 చ.గ. భూమిని రూ.22.45 కోట్లకు విజన్ ఎస్టేట్స్ సంస్థ దక్కించుకుంది. వేలం ప్రక్రియపై ఆరోపణలు రావడంతో ఏపీ సీఐడీ స్పందించింది. అగ్రిగోల్డ్‌కు విజన్ ఎస్టేట్స్ బినామీ కాదని హైకోర్టుకు తెలిపింది. వాస్తవ మార్కెట్ ధరకన్నా విజన్ ఎస్టేట్స్ తక్కువకు కోట్ చేసిందని సీఐడీ పేర్కొంది. వాస్తవ ధరకన్నా తక్కువేనని ఏపీ ప్రభుత్వం, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కూడా కోర్టుకు తెలిపాయి. ఇప్పటికే 3 సార్లు వేలం వేశామని, విజన్ ఎస్టేట్స్ మాత్రమే వేలంలో పాల్గొందని ఎస్‌బీఐ అధికారులు కోర్టు దృష్టికి తెచ్చారు. మూడు సార్లు వేలం వేసినందున ఇంకా వేచి చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఎక్కువ ధరకు కొనే వారిని తీసుకు రాలేక పోయిందని వ్యాఖ్యానించింది. విజన్ ఎస్టేట్స్‌కు భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని హైకోర్టు ఆదేశించింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com